

జహీరాబాద్ : హోతి(కే)లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



జహీరాబాద్ : హోతి(కే)లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావుకు మద్దతుగా మహిళల ప్రచారం



ఝరాసంగం: ఏడకులపల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు



ఝరాసంగం: ఎల్గోయి గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

# కారు గుర్తుకు ఓటేయాలి

- స్థానికుడిని అందుబాటులో ఉంటా
- ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించండి
- బీఆర్‌ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు
- హోతి(కే)లో ఎన్నికల ప్రచారం
- గడపగడపకూ బీఆర్‌ఎస్ శ్రేణులు



జహీరాబాద్ : హోతి(కే)లో మాట్లాడుతున్న మాణిక్‌రావు

జహీరాబాద్/ న్యాల్‌కల్/ ఝరాసంగం, నవంబర్ 26 : స్థానిక వ్యక్తిని అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తా... ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు కోరారు. ఆదివారం జహీరాబాద్ మున్సిపల్‌లోని హోతి(కే) గ్రామంలో ప్రచా రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. హోతి (కే) గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించి, అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.

**జహీరాబాద్‌లో జోరుగా కారు ప్రచారం...**

జహీరాబాద్, మొగుడంపల్లి, కోహీర్, న్యాల్‌కల్, ఝరాసంగం మండలాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈవీఎంలో 1వ నంబర్‌పై కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. జహీరాబాద్‌లోని మాణిక్‌ప్రభు వీధిలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, హౌసింగ్‌బోర్డులో నేతలు వెంకటగుప్తా, నర్సింహారెడ్డి, మంజుల, గడీలో బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, రాచన్నపేటలో మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్, నాయకులు బాగారెడ్డి, బండి మోహన్‌రెడ్డి, రాకేశ్, శివప్ప ప్రచారం చేశారు. మొగుడంపల్లి మండలంలోని సజ్జారావుపేట తండాలో టెలికాం బోర్డు సభ్యుడు, సర్పంచ్ పవార్ శంకర్‌నాయక్ ప్రచారం చేశారు. సజ్జారావుపేట తండాలో కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు.

**బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : మాణిక్‌రావు**

న్యాల్‌కల్ మండలంలోని రాంతీర్థం, గుంజోట్టి, మల్గి గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు ప్రచారం చేశారు.

**కారుకు ఓటేసి.. మాణిక్‌రావు గెలిపించాలి**


న్యాల్‌కల్ మండలంలోని హద్నూర్, న్యాల్‌కల్, మామిడ్గి, రేజింతల్, కల్‌బేమల్, మెటల్‌కుంట, గుంజోట్టి, చీకూర్తి, డప్పూర్, మల్గి తదితర గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో వివరించారు. కారు గుర్తుకు ఓటేసే బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్, హద్నూర్ పీఏసీఎస్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, నాయకులు భాస్కర్, రాజ్‌కుమార్, భూమారెడ్డి, తుక్కారెడ్డి, రాజేందర్‌రెడ్డి, బక్కారెడ్డి, మహేశ్, స్వామిదాస్, నింగప్ప, ప్రభాకర్, బాలకృష్ణ, ఎల్లారెడ్డి, మాణిక్‌రెడ్డి, సర్పంచ్‌లు కుతుబొద్దీన్, చంద్రన్న, రవికుమార్, మారుతీయాదవ్, మహిపాల్, ఎంపీటీసీలు సలీం, దేశెట్టి పాటిల్, శివానంద శ్రీపతి, ఉపసర్పంచ్ శరణయ్యస్వామి, షబ్బీర్‌ఖాన్, ఆశోక్, చంద్రప్ప, నాగిశెట్టి, శివరాజ్, వెంకట్, సత్యనారాయణ, ఇసాంపటేల్, ప్రవీణ్‌కుమార్, మక్సుద్, ప్రభాకర్, బాలకృష్ణ, సంగన్న, సంజీవ్, శ్రీనివాస్, మారుతీ, శివరాజ్, సర్పంచ్‌లు శివశంకరయ్య, చెన్నమ్మ, రవికుమార్, మారుతీయాదవ్, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.



కోహీర్‌లో ఈవీఎం నమూనాతో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

జహీరాబాద్ : హోతి(కే)లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు ప్రచారం






మొగుడంపల్లి మండలం సజ్జారావుపేటతండాలో ప్రచారం



ఝరాసంగం: చిల్లేపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



జహీరాబాద్‌లోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ప్రచారం



జహీరాబాద్‌లోని మాణిక్‌ప్రభు కాలనీలో ప్రచారం చేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్



ఝరాసంగం: చిల్లేపల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

# కాంగ్రెస్ హామీలను నమ్మొద్దు

- ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి ఓటేయాలి : బీఆర్‌ఎస్



హద్నూర్‌లో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

న్యాల్‌కల్, నవంబర్ 26 : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతుబంధుపై ఎన్నికల ముందే మాటమార్చడం చూస్తే హామీలన్నీ బూటకమేమని స్పష్టమవుతుందని బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. ఆదివారం హద్నూర్‌లో విలేకరులతో మాట్లాడారు. వారెంటీ లేని గ్యారెంటీ పథకాలతో ప్రజలు, రైతులను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నారని, కర్ణాటకలో మోసం చేసి నట్లే ఇక్కడ ఆదే చేయాలని చూస్తున్నారని విమర్శించారు. రైతుబంధుతోపాటు అనేక సంక్షేమ పథకాలను అడ్డుకునేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు పెట్టుబడి సాయాన్ని రైతుకు ఇస్తే కౌలురైతుకు ఇవ్వమని, కౌలు రైతుకు ఇస్తే రైతుకు ఇవ్వమని పీసీసీ అధ్యక్షుడు చెప్పడం ముమ్మాటికీ రైతులకు మోసం చేసే ఎత్తుగడ అన్నారు. సీఎం కేసీఆర్ 24 గంటలు కరెంట్‌తోపాటు రైతుబంధు, రుణమాఫీ చేసి రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలను నమ్మి ఓటేస్తే ఐదేండ్లు కష్టాలు పడాల్సివస్తుందన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. సమావేశంలో హద్నూర్ పీఏసీఎస్ డైరెక్టర్ ఎంఆర్ ప్రవీణ్‌కుమార్, ఉపసర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు షబ్బీర్‌ఖాన్, ఎంపీటీసీ సలీం, నాయకులు మహేశ్, శివకుమార్, రవీందర్ పాల్గొన్నారు.

# కేతకీలో ప్రత్యేక పూజలు చేసిన జడ్జి



జడ్జికి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న పూజారులు

ఝరాసంగం, నవంబర్ 26 : దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన కేతకీ సంగమేశ్వర ఆలయంలో జహీరాబాద్ సివిల్ కోర్టు జడ్జి అనుష ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చారు. అర్చకులు రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఆవరణ ఉన్న అమృతగుండంలో జల శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి గర్భాలయంలోని పార్వతీసంగమేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన, మహామంగళ హారతి, ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు రమేశ్, వీరన్న, అర్చకులు, పోలీసులు ఉన్నారు.

## నేడు పంచవటీ క్షేత్రంలో

# పద్మవ్యూహ కార్తిక దీపోత్సవం

న్యాల్‌కల్, నవంబర్ 26 : తెలంగాణలో రెండో బాసరగా పేరున్న రాఘవాపూర్ సరస్వతీదేవి పంచవటీ క్షేత్రంలో పద్మవ్యూహ కార్తిక దీపోత్సవాలకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. పీఠాధిపతి కాశీనాథ్ బాబా ఆధ్వర్యంలో ఈ నెల 27 నిర్వహించే పద్మవ్యూహ కార్తిక దీపోత్సవానికి ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఆలయానికి రెండు కిలోమీటర్ల దూరంలోని మంజీరా నదిలో భక్తులు స్నానాలు చేయడానికి ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులు గంగామాత, సరస్వతీ, సాయిబాబా, వేంకటేశ్వరస్వామి, సూర్యభగవాన్, గంగామాత ఆలయాలను దర్శించుకుంటారు. వైదిక రత్న అయ్యప్పస్వామి ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, రుద్రహోమం, చండీయాగం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాత్రివేళల్లో పంచవటీ క్షేత్ర ఆవరణలో పద్మవ్యూహ కార్తీక దీపోత్సవం నిర్వహించనున్నారు. క్షేత్ర పీఠాధిపతి కాశీనాథ్ బాబా మాట్లాడుతూ.. కార్తిక మాసంలో చంద్రుడికి విశేష గుణముంటుందని, చంద్రుడి కిరణాల్లో అమృతతత్వం ఉంటుందని వివరించారు. చంద్రుడి కిరణాలు నదుల్లో ప్రసరించడంతో నీరు అమృతత్వమవుతుందని తెలిపారు. మంజీరా నది అమృతం నుంచే ఉద్భవించి, గరుడగంగగా ప్రసిద్ధి చెందిందన్నారు. కార్తీక పౌర్ణమి రోజు శ్రీమన్నారాయణ, పరమేశ్వరుడ్ని స్మరించుకుని, సంకల్పం చెప్పుకుని మూడు సార్లు నీట మునిగి, దీపారాధన చేస్తే సర్వపాపాలు నిశిస్తాయని చెప్పారు. మహావిష్ణువు అనుగ్రహంతో సంపదలు పెరుగడమే కాకుండా జ్ఞానదీపాన్ని భక్తులు పొందవచ్చని సూచించారు.